


## పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబు

సుభాష్‌నగర్, ఆగస్టు 14: పంద్రాగస్టు ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. నగరంలోని పోలీస్ పరేడ్ మైదానాన్ని ముస్తాబు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్టాళ్ల ప్రదర్శన చేపడుతున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ మండల సమాఖ్యగా కమ్మర్‌పల్లి

మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అధ్యక్షురాలు, ఏపీఎం



మంత్రి చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న మండలసమాఖ్య అధ్యక్షురాలు, ఏపీఎం

మోర్తాడ్, ఆగస్టు 14: కమ్మర్‌పల్లి మండల మహిళా సమాఖ్య రాష్ట్రస్థాయిలో ఉత్తమ సమాఖ్యగా ఎంపికైంది. రుణాల పంపిణీ, రికవరీ, ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటు తదితర అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకుగాను ఈ అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం జరిగిన 11వ స్త్రీనిధి వార్షిక సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.. సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, ఏపీఎం కుంట గంగాధర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. 594 మండలాల్లో కమ్మర్‌పల్లి మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. అలాగే రుణాల మంజూరు, రికవరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన భీమ్‌గల్ స్త్రీనిధి మేనేజర్ సురేశ్‌కు ఉత్తమ మేనేజర్‌గా అవార్డు లభించింది. కలెక్టర్, డీఆర్డీవో, అధికారుల సూచనలు, ఐకేపీ సీసీలు, సిబ్బంది, సభ్యుల సమష్టి కృషితోనే అవార్డు దక్కిందని ఏపీఎం తెలిపారు.



నేటి నుంచి హెల్మెట్ తప్పనిసరి

# హెల్మెట్ సరే

## ట్రాఫిక్ నియంత్రణేది?

- పద్మవ్యూహాన్ని తలపిస్తున్న వాహనాల రద్దీ
- కట్టడి చర్యల్లో పోలీస్ శాఖ ఘోర వైఫల్యం
- జరిమానాలకే పరిమితమైన ట్రాఫిక్ సిబ్బంది
- పార్కింగ్‌లతో ఆక్రమణకు గురవుతున్న రోడ్లు

**నేటి నుంచి** హెల్మెట్‌ధారణను నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో తప్పనిసరి చేయబోతున్నారు. ఇదివరకే ఉన్న నిబంధనను కఠినంగా అమలు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపితే భారీ జరిమానాలు విధించనున్నారు. ఈ విషయాన్ని మూడు వారాల ముందుగానే ప్రజలకు తెలియజేసినప్పటికీ.. హెల్మెట్ వాడకంపై కనీస అవగాహన కార్యక్రమాలను చేపట్టలేదు. నామమాత్రంగా ప్రచారం చేసి ప్రజలపై జరిమానాలు విధించడమే లక్ష్యంగా పోలీసులు రంగం సిద్ధం చేశారు. హెల్మెట్ వాడకాన్ని కచ్చితంగా అమలు చేయడం మంచిదే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నియంత్రణపైనా పోలీసులు దృష్టి పెట్టాలని జనాలు కోరుకుంటున్నారు.

–నిజామాబాద్, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

**నిజామాబాద్‌లో** ఏ మూలకు వెళ్లినా ట్రాఫిక్ పోలీసుల నియంత్రణ లేమి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. విశాలంగా ఉన్న రోడ్ల దగ్గరి నుంచి మొదలు పెడితే ఇరుకు రోడ్ల వరకు ఎటువెళ్లినా తలపోటు తథ్యమనేది అందరికీ తెలిసిందే. వాణిజ్య, వ్యాపార, హోటళ్లు, హాస్పిటల్ ఏరియాలో బండి వేసుకొని తిరగాలంటే ఇక నరకప్రాయంగానే ఉంటున్నది. వీటిని మాత్రం పోలీసులు పట్టించుకోకుండా కేవలం హెల్మెట్ మాత్రమే వాడాలంటూ ప్రజలపై ఒత్తిడి చేస్తుండడం విచిత్రంగా మారింది. ప్రజల బాధ్యతను గుర్తుచేస్తున్న దరిమిలా ట్రాఫిక్ పోలీసుల విధిని కూడా బహిరంగపరుస్తున్నారు. పల్లెటూర్ల నుంచి నిత్యం వేలాది మంది నిజామాబాద్ నగరానికి వస్తూ వెళ్తుంటారు. వారికి ట్రాఫిక్ నియమాలపై అంతగా అవగాహన ఉండదు. కానీ ట్రాఫిక్ పోలీసులు మాత్రం వారిపై జరిమానాల భారాన్ని ఎడాపెడా వేస్తున్నారు. ఒకటికి మించి జరిమానాలు విధించే బదులుగా అవగాహన కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించే పద్ధతిని ఎందుకు అవలంభించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇదేదీ పట్టించుకోకుండా పద్మవ్యూహంలాంటి ట్రాఫిక్ నియంత్రణ చేయకుండా హెల్మెట్ నిబంధనను ప్రజలపై రుద్దడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నంపై జనాల్లో ఒకింత అసంతృప్తిని పెంచి పోషిస్తున్నది. శ్రీరామ నవమి, ఉగాది వంటి పర్వదినాలు, సెలవు దినాల్లో జరిమానాల పర్వం జోరుగా నిర్వహించే ఖాకీలు వాహనాల రద్దీని క్రమపద్ధతిలో నడిపించేందుకు ఆసక్తి చూపకపోవడం విడ్డూరంగా మారింది.

### పోలీసులకేది నిబంధన...

ప్రభుత్వం తీసుకోబోయే ఏ చర్యనైనా ఆదర్శవంతంగా ఉండాలి. ప్రభుత్వంలోని బాధ్యులు పాటించి ఇతరులకు స్ఫూర్తిని రగిలించాలి. కానీ అలాంటిదేమీ మచ్చుకూ పోలీస్ కమిషనరేట్‌లో కనిపించడం లేదు. ఖాకీ డ్రెస్సులో చలాన్లు విధిస్తున్న పోలీసులే హెల్మెట్ నిబంధనను విస్మరిస్తున్నారు. ఇలా ముక్కున వేలేసుకునేలా ఖాకీలే నిబంధనలు ఉల్లంఘిస్తున్న దాఖలాలు అనేకం నిత్యం కనిపిస్తున్నాయి. సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ ఆదేశాలు కేవలం సామాన్యులకే పరిమితమా? పోలీసులకు అమలు కావా? అన్న చర్చ జరుగుతున్నది. పోలీసులు కేవలం హెల్మెట్ నిబంధననే అమలు చేసి మమ అనిపిస్తారా? పారదర్శకంగా చట్టంలోని నిబంధనలు అమలు చేసి శెభాష్ అనిపించుకుంటారా? అనేది వేచి చూడాల్సిందే.

### కచ్చితంగా హెల్మెట్ ధరించాలి..

పంద్రాగస్టు నుంచి కచ్చితంగా హెల్మెట్ వినియోగాన్ని ప్రతి ద్విచక్ర వాహనాదారుడు అలవర్చుకోవాలి. ఈ నియమాన్ని ప్రజల రక్షణలో భాగంగానే అమలు చేస్తున్నాం. హెల్మెట్ లేకుం డా బయటికి వచ్చే ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తాం. జరిమానాలు విధిస్తాం. పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాం.

**- నారాయణ, ట్రాఫిక్ ఏసీపీ, నిజామాబాద్**

### నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలివే..

ఖలీల్‌వాడి, ఎల్లమ్మగుట్ట, పోచమ్మగల్లి, పెద్దబజార్, కోటగల్లి, గోల్‌హనుమాన్, బస్టాండ్, రైల్వే స్టేషన్, పాత కలెక్టరేట్, సీపీ ఆఫీస్, ఏసీపీ కార్యాలయం, సుభాష్ నగర్, హమాల్‌వాడి, శ్రద్ధానంద్ గంజ్, కొత్త కలెక్టరేట్, పూసలగల్లీ, గాంధీ చౌక్, నెహ్రూ చౌక్, ఖిల్లా రోడ్డు, నటరాజ్ థియేటర్, అర్సపల్లి, ఆటోనగర్, న్యాల్‌కల్ రోడ్డు, వర్ని చౌరస్తా, పులాంగ్ చౌరస్తా, వినాయక్ నగర్



హెల్మెట్ ధరించకుండా బైక్ నడుపుతున్న పోలీసు



ఖలీల్‌వాడీ ఏరియాలో వాహనాల రద్దీ







**భద్రత కల్పించాలి**

కోల్‌కతాలో పీజీ వైద్యవిద్యార్థినిపై లైంగికదాడి, హత్యను నిరసిస్తూ జీజీహెచ్‌లో బుధవారం జూనియర్ డాక్టర్లు సమ్మె చేపట్టారు. వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. –ఖలీల్‌వాడి, ఆగస్టు 14

## కార్పొరేషన్‌లో ప్రక్షాళన

కంఠేశ్వర్, ఆగస్టు 14: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రక్షాళన మొదలైంది. అనేక ఆరోపణల నేపథ్యంలో బుధవారం పారిశుద్ధ్య, ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న అధికారులను ఇతర సర్కిళ్లకు బదిలీ చేస్తూ కమిషనర్ మకరంద్ ఆదేశాలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా మహేశ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. హెల్త్ అసిస్టెంట్లతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఎంపీహెచ్‌ఎస్‌లను బదిలీ చేశారు.

### ప్రజలకు అందుబాటులో కమిషనర్

నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ మకరంద్ అన్ని పనిదినాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండనున్నారు. సమస్యలు, ఫిర్యాదులపై అధికారులు స్పందించకపోతే, ప్రజలు నేరుగాకమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. మున్సిపల్ సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే 14420 టోల్‌ఫ్రీ నంబర్ లేదా 08462-221001 నంబర్, కమిషనర్ వాట్సాప్ నంబర్-7815957047 కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

## బస్సుపై తెగిపడిన కరెంటు వైర్లు

**తప్పిన భారీ ప్రమాదం**

నస్రుల్లాబాద్, ఆగస్టు 14: ఆర్టీసీ బస్సుపై ప్రమాదవశాత్తు కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. అయితే, విద్యుత్ సిబ్బంది అప్రమత్తత కారణంగా పెను ప్రమాదం తప్పింది. బీర్కూర్ బస్టాండ్‌లో బుధవారం ఈ ఘటన చోటు చేసుకున్నది. బోధన్ డిపోకు చెందిన బస్సు దెగ్లూర్ వెళ్లేందుకు బీర్కూర్ బస్టాండ్ నుంచి రివర్స్ తీసుకుంటుండగా, ఎల్‌టీ లైన్ వైర్లు తెగిపడ్డాయి. ఒక్కసారిగా స్పార్క్ వచ్చి చిన్నగా మంటలు చెలరేగాయి. బస్సులో ఉన్న 80 మంది ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్టాండ్‌కు సమీపంలోనే ఉన్న సబ్‌స్టేషన్ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సుకుండే రబ్బర్ టైర్ల కారణంగా ఎర్తింగ్ రాక ప్రయాణికుల్లో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదని విద్యుత్ సిబ్బంది తెలిపారు.

## 8 మంది సీఐల బదిలీ

వినాయక్‌నగర్,ఆగస్టు 14: మల్టీజోన్-1 పరిధిలోని ఎనిమిది మంది సీఐలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు బోధన్ రూరల్ సర్కిల్‌కు, నిజామాబాద్ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణను బోధన్ టౌన్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న బి.రఘుపతికి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వోగా పోస్టింగ్ ఇచ్చారు. బోధన్ రూరల్ సీఐ కె.నరేశ్‌కుమార్‌ను నిజామాబాద్ ట్రాఫిక్ సీఐగా బదిలీ చేశారు. సీసీఆర్‌బీలో ఉన్న శ్రీనివాస్ రాజ్‌ను నగర సీఐగా నియమించారు. నగర సీఐ బి.నరహరి, టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్యను ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించారు. బోధన్ టౌన్ ఎస్‌హెచ్‌వో వీరయ్యను నిజామాబాద్ సీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని సీపీ కల్మేశ్వర్ తెలిపారు.

### తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశాలు..

మల్టీజోన్-1 పరిధిలో బదిలీ అయిన ఎస్సైలు తక్షణమే రిలీవ్ కావాలని బుధవారం సాయంత్రం జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం నుంచి ఫోన్ కాల్స్ వచ్చినట్లుగా సమాచారం. దీంతో ఎస్సైలు ఉన్న పళంగా ఠాణాలో మరొకరికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి రిలీవ్ అయ్యారు. మరోవైపు, బదిలీ అయిన సీఐలు మాత్రం రిలీవ్ కావొద్దని చెప్పినట్లు తెలిసింది.

# డాక్టర్లు కావలెను..

- మందులు ఫుల్లు.. బెడ్లు ఫుల్లు.. వైద్యులే లేరు..
- మోర్తాడ్ సీహెచ్‌సీ తీరు మారదా?
- సౌకర్యాలు మిన్నా.. ప్రయోజనం సున్నా..



మోర్తాడ్ సీహెచ్‌సీలో బీపీ చెక్ చేయించుకుంటున్న ప్రజలు

నమస్తే తెలంగాణ ఫీల్డ్ విజిట్



ఖాళీగా ఉన్న బెడ్లు

మోర్తాడ్, ఆగస్టు 14: అన్నీ ఉన్నా ప్రజలకు పనికిరానిది ఉండెందుకు..అన్న పరిస్థితి మోర్తాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ది. ఇక్కడికి వచ్చే రోగుల కోసం అన్ని సౌకర్యాలు ఉన్నాయి, కానీ డాక్టర్లు లేకపోవడం, ఎవరో ఒక డాక్టర్ చూసి మందులు రాసివ్వడంతోనే సరిపోతున్నది. మోర్తాడ్ సీహెచ్‌సీలో 30పడకలు ఉన్నాయి. ఇందులో ఐదు ఐసీయూ బెడ్లు ఉన్నాయి. అన్ని బెడ్లకు ఆక్సీజన్ అందించే అవకాశాలు ఉన్నాయి. కానీ ఈ దవాఖానలో డాక్టర్లు లేకపోవడంతో రోగులు చూయించుకొని వెళ్లిపోతున్నారు. డాక్టర్లు అందుబాటులో లేక ఆర్మూర్, నిజామాబాద్‌కు సిఫార్సు చేస్తున్నారు.

### డాక్టర్లు లేకే ఈ పరిస్థితి

మోర్తాడ్ సీహెచ్‌సీ పరిస్థితి దారుణంగా తయారైంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మోర్తాడ్ సీహెచ్‌సీలో రూ.కోటి ఖర్చు పెట్టి ఆక్సీజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించడంతోపాటు బెడ్‌లన్నింటికీ ఆక్సీజన్ సరఫరా అయ్యేలా ఐదు ఐసీయూ బెడ్లను ఏర్పాటు చేయించారు. ఈ సీహెచ్‌సీ వైద్య విధాన పరిషత్‌లోకి మారింది. ఇక్కడ జనరల్ సర్జన్, అనస్థీషియా, పిల్లల డాక్టర్, గైనకాలజీస్టు, డెంటిస్ట్‌తోపాటు ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లు ఉండాలి. కానీ, ఇప్పుడు ఒక ఎంబీబీఎస్, ఒక డెంటిస్ట్ మాత్రమే ఉన్నారు. ఎంబీబీఎస్‌ను కాంట్రాక్ట్ విధానంలో భర్తీ చేయగా, మిగిలిన ఐదుగురు డాక్టర్లలో జనరల్ సర్జన్ వారానికి రెండుసార్లు డిప్యుటేషన్‌పై వస్తారు. దీంతో ప్రతిరోజు ఒక డాక్టర్ వచ్చి మధ్యాహ్నం వరకు ఓపీ చూసి మందులు రాసిచ్చి వెళ్తున్నారు. ఇక్కడికి ప్రస్తుతం కేవలం మోకాళ్ల నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరాలతో కూడిన రోగులే ఎక్కువగా వస్తున్నారు. కిట్ల ద్వారా మాత్రమే ఇక్కడ పరీక్షలు చేస్తుండగా, మిగతా వాటిని నిజామాబాద్‌లోని టీ-హబ్‌కు పంపిస్తున్నారు. వసతులు ఉన్నా సరిపడా డాక్టర్లు లేక దవాఖానను ప్రజలు ఉపయోగించుకోలేని పరిస్థితిలో సీహెచ్‌సీ ఉండడం గమనార్హం.


జై జవాన్ ! జై కిసాన్ !!

అగ్రికల్చర్ స్పెషల్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

జై జవాన్ ! స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు జై కిసాన్ !!
మండల ప్రజలకు, రైతులకు అధికారులకు, అనధికారులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సీడ్స్ & ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ - ఆర్మూర్
అధ్యక్షులు చేపూరి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఎస్.భాస్కర్ రాజు

జై జవాన్ ! జై కిసాన్ !!
రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మట్టితో సుట్టరికం చేసి నాగలి పట్టిన రైతు నాగరికతను నేర్పి పచ్చ పచ్చ పంటలు తీసి వెచ్చవెచ్చగా మన ఆకలి తీర్చిన రైతన్నలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ఫెస్టిసైడ్స్, సీడ్స్ & ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్, ఎడపల్లి

జై జవాన్ ! రైతు సోదరులకు శుభాకాంక్షలు జై కిసాన్ !!
మట్టితో మమేకమై అరుగాలం శ్రమించి హలాలు పట్టి, పొలాలు దున్ని నేల తల్లి కడుపులో బంగారు పంటలు పండించే రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ఫెస్టిసైడ్స్, సీడ్స్ & ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్, బోధన్.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జై జవాన్ ! జై కిసాన్ !!
INDIA
రైతులకు, అధికారులకు, అనధికారులకు నాయకులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఫర్టిలైజర్స్ & సీడ్స్ అసోసియేషన్ నందిపేట్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
జై జవాన్ ! జై కిసాన్ !!
రైతన్నలకు,అధికారులకు, అనధికారులకు, నాయకులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో...
నిజామాబాద్ జిల్లా ప్రజలు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
The centre for creativity, scientific temper and human values
SATYASHODHAK PATASHALA
(Recognised by the Govt. of T.S.)
Vill: MAILARAM, Mdl: SIRIKONDA, Dist: NIZAMABAD
Cell: 94414 22194, 9441788383
Nursery to X Class English Medium
WE MOULD TOMORROW'S NATION BUILDERS

NOVA Life HOSPITAL Committed To Care
నొవా లైఫ్ హాస్పిటల్
జై జవాన్ ! జై కిసాన్ !!
మా మిత్రులకు శ్రేయోభిలాషులకు జిల్లా ప్రజల అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
INDEPENDENCE DAY
ఇప్పుడు హైదరాబాద్ కంటే నిజామాబాద్‌లో అతి తక్కువ ప్యాకేజీతో రోబోటిక్ ద్వారా కీళ్ల మార్పిడీ సర్జరీ
- తక్కువ నొప్పి
- అత్యధిక విజయవంత రేటు
- వేగవంతమైన రికవరీ
Dr.NAVEEN MALU
M.S (ORTHO) GOLD MEDALIST
First Robotic Surgeon of North Telangana
డా॥ నవీన్ మాలు
SARASWATHI NAGAR, NIZAMABAD - 503 001 TELANGANA
Ph : 08462-234777, 234888, ✆ 96400 33311